# ప్రభుత్వ బీమా శాఖ, ఆంధ్రప్రదేశ్; హైదరాబాద్

**మెమో నం.03/సాధారణ-2/2005-06/2009-10/2015-16** **తేది.27.04.2016**

**విషయం:** బీమా - 2015 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారము మూల వేతనంపై 20% వరకు ప్రీమియం తగ్గింపు చేయు ప్రతిపాదనలలో తగు మార్పులు చేయుచూ ఉత్తర్వులు జారీ చేయుటా గురించి

**నిర్దేశము :** 1. ప్రభుత్వ ఉత్తర్వుల నం.(26), ఆర్థిక మరియు ప్రణాళిక (ఆ.వి.పరిపాలన-2) శాఖ; తేది.22.02. 1995.

2. ఈ కార్యాలయ మెమో నం.12/సాధారణ/1986-87; తేది.09.05.1995.
3. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ/2005-06; తేది.16.05.2006.
4. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ/2005-06/2009-10, తేది.05.06.2010.
5. ఈ కార్యాలయ మెమో నం.03/సాధారణ/2005-06/2009-10; తేది.17.08.2010.
6. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జిఓ ఎంఎస్ నం.36; ఆర్థిక (డిఐ & ఐఎఫ్ఐ) శాఖ, తేది.05.03.2016.
7. ఈ కార్యాయ మెమో నం.03/సాధారణ/2005-06/ 2009-10; తేది.16.03.2016.

***

1. జిల్లా బీమా అధికారుల దృష్టిని పై విషయమునకు తీసుకొనివస్తూ తెలియచేయునది ఏమనగా నిర్దేశము (1) మరియు (2)నందు ప్రభుత్వ / నిర్దేశాలయపు ఉత్తర్వులననుసరించి 2015 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారము మూలవేతనంపై 20%వరకు నెలసరి ప్రీమియం తగ్గింపు చేయుచూ, ప్రతిపాదనలు సమర్పించినచో అట్టి ప్రతి పాదనలు నిర్దేశము (7)నందు తెలియజేసిన విషయమునలు సవరిస్తూ ఈ క్రింది విధముగా మార్పులు చేయడమైనది.
2. పాలసీదారుల బీమీ మొత్తం రూ.10 లక్షలు మించినచో (అన్ని పాలసీలు కలుపుకొని) అట్టి పాలసీదారులు ప్రధాన కార్యాలయ స్థాయిలోవున్నచో సివిల్ సర్జన్ మరియు మండల స్థాయిలో వున్నచో అసిస్టెంట్ సివిల్ సర్జన్ నుండి గుడ్ హెల్త్ సర్టిఫికెట్ పొంది ఉద్యోగి గత (3) సంవత్సరముల కాలములో వైద్య కారణములపై వినయోగించిన సెలవులకు సంబంధించి సెలవు వివరములు (సర్వీసు రిజిష్టరులోని నకలు ప్రతులను) సంబంధిత డిడిఓ / అధికారిచే ధృవీకరించి అట్టి ధృవీకరణ పత్రమును ప్రతిపాదనలతో పాటు సమర్పించినచో అట్టి ప్రతిపాదనలను నిబంధనల ప్రకారం ప్రాసెస్ చేయవలసిందిగా ఆదేశించడమైనది.
3. పాలసీదారు మొదటి పాలసీ కొత్త పిఆర్సి 2015 ప్రకారం ప్రతిపాదన సమర్పించినచో అట్టి వారికి మొదట వారి బేసిక్ పే ప్రకారము పాలసీ జారీచేయవలెను.

4. పాలసీదారు కొత్త పిఆర్‌సి 2015 ప్రకారం ప్రతిపాదన సమర్పిం చినచో అట్టి వారికి 01.04.2016 నుండి ఓఆర్ నిబంధనల మేరకు అమలులోనికి తీసుకొనవలెను.

5. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వున్నందున వారికి ప్రభుత్వమే ఆరోగ్య భద్రత కల్పించుచున్నందున వారి వ్యక్తిగత ఆరోగ్యమును ప్రమాణికముగా భావించవచ్చును. ఎవరైతే వారు (10) లక్షలు బీమా దాటినచో (అన్ని పాలసీలు కలుపుకొని పేరా (2) నందు తెలిపిన వివరములు సేకరించి పాలసీలు జారీ చేయవలెను.

6. ప్రతిపాదకునికి ప్రమాదకరమైన వ్యాధులు (ఎ) క్యాన్సర్ (బి) మూత్ర పిండముల వ్యాధి (సి) గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రతి పాదకులు ......... లేక అదనపు ప్రతిపాదనలను మూలవేతనము తో సంబంధము లేకుండా స్లాబు రేటులో మొదటి స్లాబు అయిన రూ.500/- నెలసరి ప్రీమియం వరకు మాత్రమే అన్ని పాలసీలు కలుపుకొని సపాదించవలసినదిగా సూచించటమైనది.

7. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జిఓ ఎంఎస్ నం.36 ఆర్థిక (డిఐ & ఐఎఫ్ఐ) శాఖ; తేది.05.03.2016 ప్రకారము కంప్యూటర్ నందు మార్పులు చేయబడినవి, తదనంతరం ప్రతిపాదనలపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది. మరియు 9వ పిఆర్‌సిలో వున్న (21-53 సంవత్సరములు సబ్ ఎస్సుర్డు టేబుల్), 10వ పిఆర్‌సిలో వున్న (21-55 సం॥ల సమ్ ఎస్సుర్డు టేబుల్) మనుగడలో వుంచడమైనదని తెలియజేయడమైనది.

8. అన్ని జిల్లా బీమా కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన వ్యాపారము ప్రాముఖ్యతను గుర్తించి త్వరితగతిన పాలసీలు జారీచేసి, శాఖ యొక్క బీమా సేవలను మరింత పాలసీదారులకు త్వరితగతిన అందే విధముగా కృషి చేయవలసినదిగా ఆదేశించడ మైనది.

9. జిల్లా బీమాధికారులపై సూచనలకు తప్పనిసరిగా పాటించవలసి నదిగాను మరియు మీ కార్యాలయ సిబ్బందికి తెలియజేయ వలసిందిగా ఆదేశిస్తూ, ఈ మెమోను మీ కార్యాలయంలో స్వీక రించగానే స్వీకృతి రశీదు పంపవలసినదిగా కోరడమైనది.

**బీమా సంచాలకులు**

**జిల్లా బీమాధికారి,**

**జిల్లా బీమా కార్యాలయము**

***